క్లుప్తంగా

18 గేట్ల ద్వారా పులిచింతల నీటి విడుదల



గేట్ల ద్వారా దిగువకు విడుదలవుతున్న నీరు

మేళ్లచెరువు: చింతలపాలెం మండలంలోని పులిచింతల ప్రాజెక్టుకు భారీగా వరద వస్తోంది. మంగళవారం ప్రాజెక్టుకు 6,10,000 క్యూసెక్కుల వరద వస్తుండగా.. 18 గేట్లను 5 మీటర్ల మేర ఎత్తి 6,17,678 క్యూసెక్కుల నీటిని అధికారులు దిగువకు వదులుతున్నారు.

రేపు మాంసం విక్రయించొద్దు

హుజూర్‌నగర్ : మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గురువారం హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో మాంసం విక్రయించొద్దని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ పరిధిలోని చికెన్, మటన్, చేపలు ఇతర మాంసం దుకాణాలను మూసివేయాలని ఏ విధమైన మాంసం విక్రయాలను చేయరాదని ఆయన తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.
నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలో అక్టోబరు 2 గాంధీ జయంతి సందర్భంగా ఎవరూ మాంసం విక్రయించొద్దని మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని చికెన్, మటన్, చేపలు విక్రయించవద్దని, ఎవరూ జీవ హింస చేయొద్దని, ఈ నిబంధనలు పాటించకపోతే వారి ట్రేడ్ లైసెన్స్‌ను రద్దు చేయడంతో పాటు 2019 మున్సిపల్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జిగా నర్సింహరావు



హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన కొండమీది నర్సింహరావు బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్లు బాలయ్య, డి దయానంద రావు, ఎస్ రామచందర్, రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ తనను నియమించినట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన వారికి ఆయన తజ్ఞతలు తెలిపారు.

కల్యాణ మండపం నిర్మాణానికి విరాళం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి అనుబంధంగా నిర్మిస్తున్న కల్యాణ మండపానికి మంగళవారం స్థానికంగా నిర్వహించిన కార్యక్రమంలో చెన్నకేశ్వాపురానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మిరియాల వెంకటయ్య, విజయలక్ష్మి దంపతులు రూ.10వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భవురిశెట్టి వెంకటరత్నం, కార్యదర్శి కొండ వెంకట సత్య నారాయణ గుప్త, కోశాధికారి వందనపు సూర్యప్రకాషరావు, వందనపు దయాకర్, చెన్నూరె వెంకటేశ్వర్లు, బుస్సా మహేష్, దివ్వెల శ్రీనివాసరావు, గజ్జి అప్పారావు, వందనపు మోహన్‌రావు, బోనగిరి ఉపేందర్, ఎస్.ఎన్.మూర్తి, వందనపు చంద్రమోహన్ పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామికి ఆకుపూజ

హుజూర్‌నగర్ : మండలంలోని బూరుగడ్డలో శ్రీ ఆది వరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రంలో మంగళవారం క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయ స్వామికి 108 తమలపాకులతో ఆకుపూజ గనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకం, గంధ సింధూర పూజలు చేశారు. పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాలతో నివేదన గావించారు. నీరాజన మంత్ర పుష్పం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, అధికారులు, ధర్మకర్తల మండలి, భక్తులు పాల్గొన్నారు.

చినవెంకన్న మృతి సీపీఎంకు తీరనిలోటు



చినవెంకన్న మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు మాతంగి చినవెంకన్న మృతి పార్టీకి తీరనిలోటని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కోట గోపి అన్నారు. తాడువాయిలో మంగళవారం అనారోగ్యానికి గురై మృతిచెందడంతో మృతదేహం వద్ద జోహార్లు అర్పించారు. చినవెంకన్న మృతిపై సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గోపి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. చినవెంకన్న అంతిమయాత్రలో జిల్లా కమిటీ సభ్యుడు షేక్ సైదా, మండల పార్టీ కార్యదర్శి శ్రీరాములు, కార్యదర్శి మాతంగి పుల్లయ్య, పెద వెంకన్న, పాల్గొన్నారు.

వీధులు ఇలా.. నడిచేది ఎలా!

మునగాల : మండలంలోని విజయరాఘవపురం గ్రామపంచాయతీ పరిధిలో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఇళ్లల్లోని మురుగునీరు వీధుల్లోకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కాగా వర్షం వచ్చినప్పుడు వీధుల్లో నీరు నిల్వ ఉండి బురదమయంగా మారడంతో నడిచేందుకు వీలులేకుండా పోతుందని గ్రామప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినప్పటికీ మురుగుకాలువల నిర్మాణాలు పూర్తిచేయకపోవడంతో బురదమయమైన వీధుల్లోనే ప్రజలు తిరగాల్సిన పరిస్థితి నెలకొన్నది. అధికారులు తక్షణమే స్పందించి యుద్ధ ప్రాతిపదికన డ్రెయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామంలో వీధుల్లో బురద లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



విజయరాఘవపురంలో బురదమయంగా ఉన్న వీధి



విజయరాఘవపురంలోని ఐదో వార్డులో..

గుంతలమయంగా పాతబస్టాండ్

హుజూర్‌నగర్ : స్థానిక పాత బస్టాండ్ గుంతల మయంగా మారింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఆ గుంతల్లో నీరు నిలిచి మరింత అధ్వానంగా తయారయ్యాయి. బస్సుల రాకపోకలతో గుంతల్లో నిలిచిన నీరు చిమ్మి ప్రయాణికులపై పడుతోంది. దీంతో పండుగకు ఊళ్లకు వెళ్లే వారికి చాలా అసౌకర్యంగా మారింది. అధికారులు స్పందించి గుంతలను పూడ్చించాలని పలువురు కోరుతున్నారు.



హుజూర్‌నగర్ : పాతబస్టాండ్‌లోని గుంతల్లో నిలిచిన వర్షపు నీరు

'స్థానిక' ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

చిలుకూరు : రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం చిలుకూరు మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ మండల నాయకుల సమావేశంలో మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో గ్రామాల్లో కలిసి వచ్చే పార్టీలతో పొత్తులు పెట్టుకొని ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకోవాలన్నారు. గ్రామాల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకోవాలని, అమలుకాని గ్యారంటీలను ప్రజలకు తెలియజేసి వాటిని ఓట్లు రూపంలో మన వైపు తిప్పుకోవాలని సూచించారు. రానున్న కాలం మనదే అని కార్యకర్తలు, నాయకులు అధైర్య పడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అక్కినపల్లి జానకీరామాచారి, అంబాల రాంబాబు, చిలుకూరు ప్యాక్స్ చైర్మన్ అలసకాని జనార్దన్, మాజీ ఎంపీపీలు దొడ్డా సురేష్‌బాబు, కొండా అన్నపూర్ణ, మాజీ జెడ్పీటీసీ భట్టు శివాజీ నాయక్, మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యులు జానివియా, తాళ్ళూరి శ్రీను, కుర్రా అచ్చయ్య, బెల్లంకొండ నాగయ్య, షేక్ పాషా, గిద్దె రాజేష్, మండల, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో స్వచ్ఛతా హీ సేవా



స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్, బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు

కోదాడ: ఉద్యోగులు తాము పనిచేస్తున్న కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పచ్చదనానికి ప్రాముఖ్యతను ఇవ్వాలని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి కోరారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా బుధవారం కోదాడ బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో చేపట్టిన వివిధ కార్యక్రమాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్, మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి కార్యాలయ ఆవరణను శుభ్రం చేశారు. అనంతరం ఆవరణలో మొక్కలను నాటారు. రెండు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కార్యాలయ ఆవరణలో అన్ని రకాల మొక్కలను నాటుతామని బీఎస్ఎన్ఎల్ సబ్ డివిజన్ ఇంజనీర్ కాసాని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్, పర్యావరణ ఇంజనీర్ భవాని, బీఎస్ఎన్ఎల విశ్రాంత ఉద్యోగులు జాఫర్‌తో పాటు బీఎస్ఎన్ఎల్ సిబ్బంది, మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంది, బీఎస్ఎన్ఎల్ కార్‌స్టాండ్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

మహాబతుకమ్మ వేడుకల్లో సతీశ్ డప్పు బృందం



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న సతీష్ డప్పు బృందం సభ్యులు

గరిడేపల్లి : హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో సోమవారం నిర్వహించిన మహాబతుకమ్మ వేడుకల్లో గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం పాల్గొంది. ఆ బతుకమ్మ సంబరాలు గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డు లభించింది. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధించి చరిత్ర సృష్టించాయి. ఈ బృందానికి అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి, అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రోగ్రాంలో కల్పన, స్వరూప, నాగమణి, భువనేశ్వరి, చంద్రకళ, వీరబాబు, శోభన్, వెంకటమ్మ, సుగుణ, నాగమణి, కుమారి, సంధ్య, రమణ, పాల్గొన్నారు.

కులరహిత సమాజం కోసం ఉద్యమిద్దాం



కోదాడ రూరల్ : మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహారావు



గరిడేపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న పోటు లక్ష్మయ్య

కోదాడరూరల్ : కులరహిత సమాజం కోసం కలిసికట్టుగా ఉద్యమిద్దామని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి వి.నరసింహారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని లాల్‌బంగ్లాలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రూప్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడ లేనటువంటి కుల వ్యవస్థ భారతదేశంలో ఉందని దీనిని రూపుమాపాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి, పోకల మైసయ్య, విజయ్, వీరబాబు, కాశీం, చోటు, రవితేజ, కొండయ్య, సాలమ్మ పాల్గొన్నారు.

గరిడేపల్లి : దేశంలో కుల రహిత సమాజం కోసం కృషి చేయాలని రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కామళ్ల నవీన్‌లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో రైతు కూలీ సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు గ్రామ గ్రామాన కులం దురహంకార దాడులకు హత్యలకు వ్యతిరేకంగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ సమాజంలో ప్రత్యేక చైతన్య ప్రచార కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామళ్ల శ్రీను, సాంబయ్య, మల్లయ్య, పర్వతాలు, అంజయ్య, రాములు, నవీన్, యశ్వంత్, సైదులు, మంగమ్మ, రేణుక, మాధవి పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు

చిలుకూరు: మండల కేంద్రం చిలుకూరులో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కట్ట మైసమ్మ బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు బోనాలు ఎత్తుకొని వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ముదిరాజ్‌లు పాల్గొన్నారు

దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు



కోదాడ : బ్రహ్మంగారి గుడిలో కుంకుమార్చన నిర్వహిస్తున్న మహిళలు



కోదాడ : 13వ వార్డులో కనకదుర్గ అమ్మవారి అలంకరణలో..

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని స్వయంవ్యక్త శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా మంగళవారం అమ్మవారు శ్రీ మహాకనకదుర్గాదేవీ అవతారంలో భక్తులకు దర్శన మిచ్చారు. ఆలయ పూజారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులు, అధిక పంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.
నేరేడుచర్ల : నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ, శివాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తొమ్మిదో రోజు అమ్మవారులను దుర్గాదేవిగా అలంకరించారు. అనంతరం మహాచండీ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మొలుగు శ్రీనివాసాచార్యులు, ఆలలయ ప్రధాన పూజారి ఉగ్రదండి శివ ప్రసాద శర్మ, ఎస్ఐ రవీందర్, ఆలయాల కమిటీ చైర్మన్లు కొణతం ఆదిరెడ్డి, రాచకొండ రామ కోటేశ్వర్‌రావు, కొణతం చిన వెంకట్‌రెడ్డి, నాగండ్ల శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.
కోదాడరూరల్ : పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ఘనంగా సాగుతున్నాయి. మంగళవారం అమ్మవారిని దుర్గాదేవి రూపంలో అలంకరించి కుంకుమ పూజలు నిర్వహించారు.
నడిగూడెం : దేవీనవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలోని వల్లాపురంలో కనకదుర్గమ్మ విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలను భక్తి, శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



నేరేడుచర్ల : విజయదుర్గ ఆలయంలో దుర్గాదేవిని పూజిస్తున్న భక్తులు

జగన్నాథపురంలో అన్నదానం

మునగాల : మండలంలోని జగన్నాథపురంలో మంగళవారం దేవీ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు, గ్రామప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జై దుర్గాయూత్ ఆధ్వర్యంలో..

మేళ్లచెరువు : చింతలపాలెం మండలంలోని చింత్రియాల గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా మంగళవారం జై దుర్గాయూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది, మాజీ కౌన్సిలర్ జక్కుల వీరయ్య యాదవ్, ఆంజనేయులు, నర్సింహరావు, కృష్ణారెడ్డి, అహ్మద్, తిరుపతిరావు, వెంకటరెడ్డి, కొండలు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : మహాకనకదుర్గా దేవీ అవతారంలో అమ్మవారు

దాసారంలో..

నేరేడుచర్ల : నేరేడుచర్ల మండలం దాచారంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రదా వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మసూధన్‌రెడ్డి, లక్ష్మణ్, శ్రీరాములు, వెంకటేశ్వర్లు,. సైదాచారి, రవి, సంతోష్, గోపయ్య, వెంకన్న, వేణు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



గరిడేపల్లి : సర్వారంలో..



నడిగూడెం : వల్లాపురంలో ..

క్రీడాకారులను ప్రోత్సహించాలి




కోదాడ : క్రీడాకారులకు బాల్, నెట్ బహూకరిస్తున్న దాత

కోదాడ : క్రీడలను ప్రోత్సహించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రెవెన్యూ అధికారి జానకిరాంరెడ్డి కోరారు. బుధవారం కోదాడకు చెందిన వాలీబాల్ క్రీడాకారుడు సతీష్‌గౌడ్ తన పుట్టిన రోజు సందర్భంగా బాలుర పాఠశాలలో వాలీబాల్ క్రీడాకారులకు రూ.5వేల విలువైన క్రీడా వస్తువులను బహూకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోదాడ బాలుర పాఠశాలలో ప్రతి రోజు 30 మంది బాలబాలికలు వాలబాల్ క్రీడలో శిక్షణ పొందుతున్నారని వారికి అవసరమైన క్రీడా వస్తువులను దాతలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఖాజా, క్రీడాకారులు జూలూరి వీరభద్రం, చెరుకు అశోక్, విష్ణువర్ధన్, ఖలీల్, పంది కళ్యాణ్, ఎస్‌కె. బాగ్దాద్, ఏడుకొండలు, బాస్కర్, అలెక్స్, శ్రావణ్, సాయిరాజ్‌తో పాటు పలువురు వాలీబాల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

చిలుకూరు: గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, కబడ్డీ జాతీయ క్రీడాకారుడు నామా నరసింహారావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నారాయణపురం 2017–18 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామ స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఐక్యమత్యానికి దోహదపడుతాయని అన్నారు. కబడ్డీ పోటీలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ చిలుకూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రావు, వినయ్, సీనియర్ క్రీడాకారులు కాసయ్య, రామయ్య, వేణు, రమేష్, క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి రథోత్సవం



పూలతో అందంగా అలంకరించిన అమ్మవారి రథం

మేళ్లచెరువు : దేవీనవరాత్రుల్లో భాగంగా మంగళవారం అమ్మవారు దుర్గాదేవిగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని నవదుర్గా ఆలయంలో వైభవంగా రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక వాహనంపై అమ్మవారి విగ్రహం ఉంచి రంగురగుల పూలతో వాహనాన్ని అత్యంత ఆకర్షణీయంగా అంలకరించారు. ఈ కార్యక్రమంలో కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, విష్ణువర్ధన్‌శర్మ, భానుకిరణ్‌శర్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు వైద్యశిబిరం

సూర్యాపేట : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బందికి మంగళవారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. జిల్లా ఆరోగ్య శాఖ సహకారంతో జరిగిన ఈ హెల్త్ క్యాంపులో పారిశుద్ధ్య సిబ్బందికి వైద్యపరీక్షలు జరిపారు. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలు అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ హనుమంతరెడ్డి మాట్లాడారు. ఆరోగ్య శిబిరంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్ పాల్గొన్నారు.

కాలిఫోర్నియాలో బతుకమ్మ వేడుకలు

నేరేడుచర్ల : అమెరికాలోని కాలిఫోర్నియాలోని సాన్ ఫ్రాన్సిస్కోలో సాన్ రామన్ ప్రాంతంలో నేరేడుచర్లకు చెందిన మహిళలు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాహితి మందడి, శ్రవంతి ఆలూరి, సరిత కోప్పోలు, నిహారిక అలుగుబెల్లి, నీరజ నేరుడుగొమ్మ, మనోజ్ఞ మలికిరెడ్డి, మాధవి ఎర్రం, కవిత దొంతిరెడ్డి, ప్రతిమ పుట్ట తదితరులు పాల్గొన్నారు.



కాలిఫోర్నియాలో బతుకమ్మ ఆడుతున్న నేరేడుచర్ల మహిళలు